భక్తిమార్గంతో ప్రశాంత జీవితం

● మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మహాయజ్ఞం నిర్వాహకులతో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పాల్వాయి స్రవంతి

మర్రిగూడ, జూలై 27 : భక్తిమార్గంతో జీవితం ప్రశాంతంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్-జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో వేణుదత్త సువర్ణలక్ష్మి దాంపత్య వ్రత మహాయజ్ఞాన్ని నిర్వహించారు. ఈ యజ్ఞంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం నిర్వాహకులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతిరెడ్డి, మునగాల నారాయణరావు, మాజీ ఎంపీపీలు మెండు మోహన్‌రెడ్డి, అనంత రాజుగౌడ్, రైతు బంధు సమితి మాజీ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పాలన పేరుతో దౌర్జన్యం తగదు : మాజీ ఎమ్మెల్యే భగత్

సోములును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

నిడమనూరు, జూలై 27 : ప్రజా పాలన పేరుతో ప్రజలపై దౌర్జన్యం చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదని నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. శాఖాపురం గ్రామంలో ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారన్న అక్కసుతో కాంగ్రెస్ కార్యకర్త దాడి చేసి గాయపర్చిన నల్లగంతుల సోములును ఆయన నివాసంలో శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం పేరుతో ప్రజావాణి నిర్వహిస్తున్న ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోగా కాంగ్రెస్ పార్టీవారు దాడులకు తెగబడటాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఫోన్‌లో కోరారు.

కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

● హైకోర్టు న్యాయవాది వంశీధర్‌రెడ్డి

చట్టాల అవగాహన కల్పిస్తున్న వక్తలు

రామగిరి, జూలై 27 : కేంద్రం ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన చట్టాలపై న్యాయవాదులంతా అవగాహన పెంచుకోవాలని హైకోర్టు న్యాయవాది వంశీధర్‌రెడ్డి, మహిళా లా కళాశాల ఆంధ్ర మహిళా సభ ప్రిన్సిపాల్ లక్ష్మీ, కేశవ మెమోరియల్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి సూచించారు. నల్లగొండలోని ఓ హోటల్లో శనివారం న్యాయవాద పరిషత్ నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌నకు హాజరై మాట్లాడారు. బ్రిటిష్ కాలం నుంచి అమలులో ఉన్న కొన్ని చట్టాలను మారుస్తూ నూతన న్యాయ సంహిత న్యాయవాదులు అటు ప్రజలు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐపీసీ ఇండియన్ ఎవిడెన్స్ యాక్టలలో తీసుకొచ్చిన మార్పులను కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరాన్ని ఆవశ్యకతను వివరించారు. సదస్సులో న్యాయవాద పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సోమసాని సునీల్, కోశాధికారి మంగులాల్ , జిల్లా అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శినాగరాజు, కట్ట సూర్యసంపత్, న్యాయవాదులు అక్కినపల్లి మురళీధర్‌రావు, నూకల నర్సింహారెడ్డి, నేతి రఘుపతి, పల్లెబోయిన శ్యాంసుందర్, ఫాతీమా, ప్రమీల పాల్గొన్నారు.

రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

సూర్యాపేట రూరల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

సూర్యాపేటరూరల్, జూలై 27 : మండల పరిధిలోని కేసారం రైతు వేదికలో రూ.లక్ష లోపు రుణమాఫీ కానీ రైతుల నుంచి శనివారం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. అదే విధంగా రైతుబీమా దరఖాస్తులు కూడా తీసుకున్నారు. కార్యక్రమంలో ఏఓ దినకర్, వ్యవసాయ విస్తరణాధికారి ముత్తయ్య, రైతులు ఉన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం, తిమ్మాపురం క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల్లో రైతుబీమా దరఖాస్తులను ఏఓ మల్లారెడ్డి శనివారం స్వీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సత్యం, శోభారాణి, రైతులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్‌తో సురక్షిత నీరు : ఎంపీడీఓ

దిర్శనపల్లిలో సర్వేలో పాల్గొన్న ఎంపీడీఓ సునీత

నూతనకల్, జూలై 27 : జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ సురక్షిత నీరు అందించాలనే లక్ష్యంతో సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సునీత అన్నారు. మండలపరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో శనివారం జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికి తిరిగి అభిప్రాయాలు సేకరించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి వెంకన్న, సభ్యులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పట్టాదారు పాస్‌బుక్ పోయినది
నెనావత్ పాపనాయక్, S/o.సుక్కు, R/o.లోక్యా తండ (గ్రా॥), త్రిపురారం (మం), నల్లగొండ (జి), TS, నివాసికి చెందిన పొలం పాస్‌బుక్ (No.T28170240720) త్రిపురారం నుండి లోక్యా తండ వెల్తుండగా పోయినది దొరికినవారు సంప్ర॥9553248365.

PLOT FOR SALE
★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327685

అద్దెకు బిల్డింగ్ కావలెను
మిర్యాలగూడ మెయిన్ రోడ్డులో నర్సింగ్ హోమ్, హాస్పిటల్ కొరకు గ్రౌండ్ ఫ్లోర్ 2000 Sft నుండి 5000 Sft వరకు అద్దెకు కమర్షియల్ స్పేస్ కావలెను.
7032191119

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

● జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే ఆరీఫ్

నకిరేకల్ : ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే ఆరీఫ్

నకిరేకల్, జూలై 27 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధనకు కృషిచేయాలని నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె ఆరీఫ్ సూచించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ర్యాగింగ్‌పై అడ్వకేట్ యాదగిరి విద్యార్థులకు అవగామన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బిచినేపల్లి ప్రకాశ్‌రావు, కార్యదర్శి ఎన్. సూర్యచంద్రరావు, ట్రెజరర్ శివకోటి ఆంజనేయులు, నవ్య క్లబ్ ప్రెసిడెంట్ నెమరుగొమ్ముల రమాదేవి, కోశాధికారి వై. రఘునమ్మ, ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, సభ్యులు, లీగల్ అడ్వకేట్లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విద్యార్థులను మధ్యాహ్న భోజనం వివరాలను తెలుసుకుంటున్న డీఈఓ భిక్షపతి

మునుగోడు,జూలై 27: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని డీఈఓ భిక్షపతి శనివారం తనిఖీ చేశారు. ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన భోజనం అందించడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన ఆదేశాల మేరకు డీఈఓ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి భోజనన నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని నిర్వాకులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. స్టాక్‌రూంలోని బియ్యాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ కూకుంట్ల నర్సింహ, ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతులకు సరిపడా ఎరువులు : డీఏఓ శ్రవణ్‌కుమార్

స్టాక్‌ను పరిశీలిస్తున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

మిర్యాలగూడ, జూలై 27: జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, రైతులూ అధైర్య పడవద్దని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ తెలిపారు. మిర్యాలగూడలోని ఎరువుల గోదామ్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నందున రైతులు అధైర్య పడకుండా స్థానిక పీఏసీఎస్‌ల్లో పొందవచ్చని తెలిపారు. అలాగే రైతుబీమా, పంటల వివరాల నమోదు ప్రక్రియను, రుణమాఫీ ఫిర్యాదులను, పరిష్కారాలను, పంట రుణాల రెన్యువల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏడీ పోరెడ్డి నాగమణి, మార్క్‌ఫెడ్ అధికారులు, ఏఓ, ఏఈఓలు ఉన్నారు.

వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్‌గా అంజయ్య

చిట్యాల, జూలై 27 : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్‌గా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బొడిగ అంజయ్య నియమితులయ్యారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ జాతీయ చైర్మన్ ఎంవీఎల్. నాగేశ్వర్‌రావు, రాష్ట్ర చైర్మన్ నల్లమాల శ్రీకాంత్ ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర చైర్మన్లకు కృతజ్ఞతలు తలిపారు.

నిరుపేద కుటుబానికి నిత్యావసర సరుకులు

కొండమల్లేపల్లి, జూలై 27 : రిషీ సంస్కృతి విద్యా కేంద్ర బెంగళూరు, కొండమల్లేపల్లి ఎస్ఎస్‌వై సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తబాయి గ్రామాన్ని చెందిన నిరుపేద, అనాథ కుటుంబానికి శనివారం మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరకులకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే కొత్తబాయి గ్రామానికి చెందిన దోమల సత్తయ్య, పద్మకు ముగ్గురు కుమార్తెలు. సత్తయ్య కొన్నేండ్ల క్రితం మృతి చెందాడు. ఈక్రమంలో వారం రోజుల క్రితం తల్లి పద్మ కూడ అత్మహత్య చేసుకొంది. దాంతో ముగ్గురు అమ్మాయిలు పార్వతమ్మ, పావని, వెంకటమ్మ అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న రిషీ సంస్కృతి విద్యా కేంద్ర బెంగళూరు, కొండమల్లేపల్లి ఎస్ఎస్‌వై సంస్థ వారు నిత్యావసర సరుకులు, 10వ తరగతి చదువుతున్న చిన్న అమ్మాయి వెంకటమ్మకు సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏరుకొండ రాము, అలుగువెల్లి నాగార్జునరెడ్డి, గాయత్రి పరివార్ వించమూరి చంద్రమౌళీ, వి. సత్యనారాయణ, జగదీశ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్‌ఓ

కేసారం పల్లె దవాఖానాలో సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంహెచ్‌ఓ కోటాచలం

సూర్యాపేట రూరల్, జూలై 27 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. మండల పరిధిలోని కేసారం గ్రామంలో శనివారం ఆయన పల్లె దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్లు స్రవంతి, సుష్మ, సిబ్బంది అంజయ్య, ఉపేంద్ర, రాజేశ్వరి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఆత్మకూర్.ఎస్, జూలై 27 : విద్య, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వద్ద పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య మాట్లాడుతూ బడ్జెట్‌పై నిరుద్యోగులు, విద్యార్థులు పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు జలగం సుమంత్, పిడమర్తి భరత్, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, సంధ్య, మానస, ప్రవళిక, శైలజ తదితరులున్నారు.

నడిగూడెం తాసీల్దార్‌గా సరిత


మాట్లాడుతున్న తాసీల్దార్ సరిత

నడిగూడెం, జూలై 27: మండల తాసీల్దార్‌గా వి.సరిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. ఈమె ఆదిలాబాద్ జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. నడిగూడెం తాసీల్దార్ హేమమాలిని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

అర్వపల్లి, జూలై 27 : జాజిరెడ్డిగూడెంలో మనస్తాపానికి గురై శనివారం వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రైతు నిమ్మల యాగయ్య(38) తాగుడుకు బానిసయ్యాడు. భార్య ఉపేంద్రతో నిత్యం గొడవలు పడుతుండడంతో విసిగిన ఆమె యాగయ్యను విడిచి వెళ్లిపోయింది. కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి కుమార్తె ఉంది. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాకూబ్ తెలిపారు.

నల్లగొండ టూటౌన్-2 ఎస్ఐగా మానస బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన మానస

నీలగిరి, జూలై 27 : నల్లగొండ టూటౌన్ ఎస్-2 ఎస్ఐగా నల్లగొండ పట్టణానికి చెందిన జి.మానస శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2018 బ్యాచ్‌కు చెందిన మానస జిల్లా కేంద్రంలో కార్యాలయంలో ట్రిబుల్ సీఎస్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో ఆమెను నల్లగొండ టూటౌన్‌కు బదిలీ చేస్తూ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణంలో శాంతిభద్రతలను కాపాడేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలి :కేవీపీఎస్

మిర్యాలగూడ, జూలై 27: నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరశురాములు అన్నారు. మిర్యాలగూడలోని పలు సంక్షేమ హాస్టళ్లను శనివారం ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించి సొంత భవనాలను నిర్మించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, దుస్తులు, నోట్ పుస్తకాలు అందించాలని అన్నారు. కార్యక్రమం లో కోడిరెక్క మల్లయ్య, సావిత్రి, రూపశ్రీ పాల్గొన్నారు.

గ్రామాల్లో జ్వరాలు తగ్గుముఖం : వైద్యాధికారి యోగస్వీ

నకిరేకల్, జూలై 27 : మండలంలోని గ్రామాల్లో సీజనల్ జ్వరాలు తగ్గుముఖం పడుతున్నాయని పీహెచ్‌సీ వైద్యాధికారి యోగస్వీ తెలిపారు. మంగళపల్లి గ్రామంలో పీహెచ్‌సీ(ఓగోడు) ఆధ్వర్యంలో శనివారం ఐదో రోజు 23 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 15 మంది రోగుల నుంచి రక్తనమూనాలు సేకరించి నల్లగొండ టీ హబ్‌కు పంపించారు. ముగ్గురు జ్వరాల బారిన పడగా ఒకరికి చికున్‌గున్యా నమోదైనట్లు వైద్యాధికారి తెలిపారు. ఎల్‌హెచ్‌పీలు కావ్య, ఈశ్వరి, ఝాన్సీ, హెచ్ఈఓలు రాపోలు రవి, నర్సింహచారి పాల్గొన్నారు.

డీటీఎఫ్ నిరసన

రామగిరి, జూలై 27 : విద్యా రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని డీటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక గడియారం సెంటర్‌లో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యా రంగానికి 7.31 శాతం నిధులు కేటాయించడం దారుణమన్నారు. ప్రదర్శనలో విద్యా పరిరక్షణ కమిటి జిల్లా గౌరవాధ్యక్షుడు ఆర్.విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు పి.వెంకులు, ప్రధాన కార్యదర్శి కె.రత్నయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కేతేపల్లి, జూలై 27 : టీవీఎస్ వాహనాన్ని బొలేరో వాహనం వేగంగా ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మరణించగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రంలోని 65 వ నంబరు జాతీయ రహదారిపై శనివారం జరిగింది. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కందికంటి వెంకన్న(55) అదే గ్రామానికి చెందిన చింత నర్సింహతో కలిసి టీవీఎస్ వాహనంపై నకిరేకల్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు.ఈ క్రమంలో మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు స్కూల్ ఎదురుగా హైవేపై ఉన్న యూటర్న్ వద్దకు రాగానే వెనుక నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న బొలేరో నరసింహ టీవీఎస్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుకాల ఉన్న వెంకన్నకు అక్కడికక్కడే మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. నర్సింహను చికిత్స నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎంపీపీఎస్‌లో బాలసభ

తిరుమలగిరి(తుంగతుర్తి), జూలై 27 : మండలంలోని వెంపటి ఎంపీపీఎస్‌లో నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం బాల సభ నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం పాలకుర్తి ఎల్లయ్య మాట్లాడుతూ ప్రతి నెలా నాలుగో శనివారం బాలసభ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, శిలోజు రమాదేవి, అబ్బగాని మంజుల పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం బాల సభ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాకాంబరీగా సరస్వతి మాత

రామగిరి, జూలై 27: ఆషాఢ మాసం పురస్కరించుకుని నల్లగొండలోని తులసీనగర్ భక్తాంజనేయస్వామి ఆలయ ఆవరణలోని సరస్వతీ అమ్మవారికి శనివారం శాకాంబరీ ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌ను వివిధ రకాల కూరగాయలతో అలకరించారు. వేడుకల్లో ఆలయ అర్చకులు శివప్రసాద్‌శర్మ, జి.హరీశ్ శర్మ, హనుమంతాచార్యులు, జూనియర్ అసిస్టెంట్లు జి.శేఖర్ పాల్గొన్నారు.

చింతపల్లి సాయిబాబాకు కలెక్టర్ నారాయణరెడ్డి పూజలు

సాయిబాబాను దర్శించుకున్న కలెక్టర్ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు

మాల్, జూలై 27: చింతపల్లి సాయి బాబాను కలెక్టర్ నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు. శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, అర్చకులు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీరాములు, తాసీల్దార్ విజయ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు కొమరిశెట్టి వెంకటయ్య, పూరె కృష్ణయ్య, కంభం పుల్లారెడ్డి, తడకమల్ల శ్రీను ఉన్నారు

మహిళ ప్రాణాలు కాపాడిన సిబ్బందికి ఎస్పీ అభినందన

పోలీసులను అభినందిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి/ కొండమల్లేపల్లి, జూలై 27 : కొండమల్లేపల్లి మండలం అంబోతుతండాకు చెందిన శ్రీనివాసులు-నందులు మధ్య చిన్న గొడవ కారణంగా భార్య క్షణికావేశంలో ఇంట్లో ఆత్మహత్యకు యత్నించింది. నందులును భర్త వెంటనే బైక్‌పై దవాఖానకు తీసుకెళ్తున్న క్రమంలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ రామ్మూర్తికి చెప్పగా ఆయన స్పందించి పోలీస్ వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆమె ప్రాణాలు కాపాడారు. ఈ నేపథ్యంలో ప్రాణాలు కాపాడిన పోలీసులు సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ నల్లగొండలోని తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో సీఐ ధనంజయ్యగౌడ్, ఎస్ఐ రామ్మూర్తి, సిబ్బంది మజీద్, రాము,ప్రవీణ్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులంతా అంగన్‌వాడీ కేంద్రానికి రావాలి

● నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల

లబ్ధిదారులతో మాట్లాడుతున్న సీడీపీఓ తూముల నిర్మల

నీలగిరి, జూలై 27: అంగన్‌వాడీ కేంద్రంలో లబ్దిదారుడిగా నమోదైన ప్రతి ఒక్కరూ కేంద్రానికి వచ్చి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ తూముల నిర్మల సూచించారు. కనగల్ మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను, స్టాక్‌లను పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చిన లబ్ధిదారులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. చిన్నారులు అనారోగ్యంగా ఉంటే వారిని గుర్తించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. దాంతో పాటు ఎప్పటికప్పుడు సంబంధిత ఆరోగ్య కేంద్రాలకు సమాచారం అందించాలని సూచించారు. ఇలాంటి చిన్నారులకు ఏలాంటి ఆహారం ఇంటివద్ద అందించాలో క్షుణ్ణంగా తల్లిదండ్రులకు వివరించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ,ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

యూనిఫామ్ స్టిచ్చింగ్‌తో మహిళలకు ఉపాధి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

పాఠశాలల నిర్వాహకులకు యూనిఫామ్ అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, జూలై 27 : అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మహిళా పొదుపు సంఘాలకు స్వశక్తి కుట్టు కేంద్రం ఏర్పాటు చేసి యూనిఫామ్ కుట్టించడంతో వారికి ఉపాధి లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. ఈ సందర్భంగా సంఘ మహిళలు కుట్టిన యూనిఫామ్‌ను శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయా పాఠశాలలకు అందించి మాట్లాడారు. మొత్తం 43 పాఠశాలల్లో పిల్లలకు యూనిపామ్ కుట్టే బాధ్యతను మెప్మా పొదుపు సంఘాల మహిళలకు అప్పగించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఈఈ జేకేడీ ప్రసాద్, ఇంజినీరింగ్ సెక్షన్ ఎస్‌ఎస్ ఆర్ ప్రసాద్, టీఎంసీ శ్వేత, సీఈఓ సువర్ణ, ఉమ పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌కు నివాళి

అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న విజయీభవ ట్రస్టు సభ్యులు

కోదాడ, జూలై 27 : మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా విజయీభవ, స్వర్ణభారతి ట్రస్టు, ఇరుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని గాంధీపార్క్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొంది ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి కలామ్ అని కొనియాడారు. కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్టు అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాస్‌రావు, ఇరుకుళ్ల ఫౌండేషన్ అధ్యక్షుడు చెన్నకేశవరావు, యాద సుధాకర్, పుల్లకాండం, సాంబశివరావు, గుడుగుంట్ల సాయి, పైడిమర్రి రామారావు, జగిని ప్రసాద్, వెంకటనారాయణ, వెంకటేశ్వర్‌రావు, రవి పాల్గొన్నారు.

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

WALK-IN INTERVIEW

Vice - Principal (High School),– M.Sc with B.Ed. Graduates having a minimum of 5 to 6 years' experience (Excellent Academic track with exposure to School Curriculum, Co-Curricular and Extra-Curricular Activities is mandatory) in a reputed School.
Candidates meeting the above criteria may walk-in for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 30th & 31st July 2024 (Tuesday & Wednesday)** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.
Contact No: +91 9490436818 or +91 7997991494.